## దివ్యాంగులకు కొండంత అండగా కేసీఆర్
### బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్6 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో దివ్యాంగుల పాత్ర మరువలేనిదని, వారిని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి కొండంత అండగా నిలిచారని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మెదక్‌లోని మాయా గార్డెన్‌లో నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులను చిన్నచూపు చూశాయని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత సిఎం కేసీఆర్ వారి సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులకు చాలీచాలని పెన్షన్ అందజేయగా, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పెన్షన్‌ను రూ.4,016 కు పెంచినట్లు వివరించారు. రాబోయే మన ప్రభుత్వంలో రూ.6,016 కు పెంచనున్నట్లు చెప్పారు. ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర దివ్యాంగుల సహకార సంఘం చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మద్యం నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై కంట్రోల్ రూం ఏర్పాటు : కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, నవంబర్6 ప్రభాతవార్త:** మద్యం నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకట నలో తెలిపారు. సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో మద్యం అక్రమ నిల్వలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. డిపార్ట్‌వ మెంట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004252523, ఎక్సైజ్ కంట్రోల్ రూం, మెదక్ 9441401084, 8712658903 ఈ పై నెంబర్లలో ప్రజలు సంప్రదించాలని, మద్యం నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై కంట్రోల్ రూమ్‌కి 24/7 ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు.



అక్రమంగా బెల్లం పౌడర్, పటికను తరలిస్తున్న వాహనాన్ని వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం పౌడర్ సీజ్
### 4వందల బెల్లం బస్తాలు, 10 కిలోల పటిక స్వాధీనం

**జహీరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న బెల్లం పౌడర్, పటికను ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం పట్టణ శివారులోని అల్గోల్ చౌరస్తాలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ సిఐ అశోక్‌కుమార్ కథనం ప్రకారం... ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, జిల్లా అధికారిణి గాయత్రిల ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల ప్రాంతలో అల్గోల్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న తరుణంలో అటుగా వచ్చిన ఐచర్ వాహనం (కెఎ 56 7607)ను తనిఖీ చేయగా వాహనంలో 400 బస్తాల బెల్లం పౌడర్, 10 కిలోల పటిక లభ్యమైందన్నారు. వాహనాల తనిఖీలో సిఐ రమేష్‌రెడ్డి, ఎస్ఐలు రమేష్, గిరి అంజయ్య, హెడ్ కానిస్టేబుళ్లు యాదయ్య, హాలీం, ప్రభు, కానిస్టేబుళ్లు శంకర్ నాయక్, గోపాల్ తదితరులు ఉన్నారని సిఐ అశోక్‌కుమార్ వివరించారు.

## నేడు ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు
### హాజరుకానున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఈటల రాజేందర్

**గజ్వేల్, నవంబర్ 6 (ప్రభాతవార్త):** నేడు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన సమీకరణ కోసం బిజెపి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు భారీ ర్యాలీగా వెళ్ళి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈటల రాజేందర్ నామినేషన్‌తో గజ్వేల్‌లో రాజకీయం మరింత వేడెక్కనున్నది. చాప కింద నీరులా బిజెపి నాయకులు గ్రామాల్లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈటల నామినేషన్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు బిజెపి నేతలు తెలిపారు. గతంలో గజ్వేల్ నియోజకవర్గంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి మూడో స్థానంలో ఉండేదని, ఈటల రాజేందర్ రాకతో బిజెపిలో కేడర్ మరింత పెరగడంతో పాటు భారీగా చేరికలు జరుగు తున్నాయి. ఈటల రాజేందర్ తరపున బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, స్థానిక గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు ధరం గురువారెడ్డి, నలగామ శ్రీనివాస్, పేర్ల శ్రీనివాస్, మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు బండారు మహేష్, ఉప్పల మధుసూదన్, కుడిక్యాల రాములు, నందన్‌గౌడ్, నాగు ముదిరాజ్, గుంటుకు శ్రీనులు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు.

## పొట్టోడిని కాను నేను ..గట్టోడిని
### -గాంధీభవన్‌లో పొన్నంకు బిఫాం అందజేసిన అధిష్టానం
### -వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్న విపక్షాలకు పొన్నం సమాధానం



గాంధీభవన్‌లో హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ బిఫాంను పొన్నం సోదరుడు అందుకుంటున్న దృశ్యం

**హుస్నాబాద్, అక్టోబరు6, ప్రభాతవార్త :** తనను పొటోట్టోని అంటూ అధికారపార్టీ అయిన విపక్షం వారు విమర్శిస్తున్నారని కానీ వ్యక్తిగత విమర్శలు ఎవరికి సమంజసం కాదని అయినా తాను దమ్మున్న గట్టోడినని విపక్షాలకు వ్యంగంగా సమాధానమిచ్చారు. సోమవారం నాడు ఆయన బిఫాంను అందచేయడంతో అతని సోదరుడు బిఫాం అందుకుని వచ్చిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసమస్యలకోసం పోరాడుతున్న కాంగ్రెస్‌పార్టీలోకి వలస వస్తున్నారని అందరిని సాదరంగా ఆహ్వనిస్తున్నామని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కూచనపల్లి గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరారు.

## ఓటింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన

**చిన్నశంకరంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం మదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఓటు హక్కుపై విద్యార్థులకు మాక్ పోలింగ్‌ను సోమవారం నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికలకు సంబంధించి విధి విధానాలు నియమా లు నిర్వహణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిం దన్నారు. ఈ మాక్ పోలింగ్‌లో 240 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, పుష్పలత, నరసింహరెడ్డి, బి రాములు, లక్ష్మీ, మాధవి, కన్వర్‌కుమార్, రాజప్ప సీఆర్‌పి ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనంపల్లికి ఓటేస్తే బంగాళాఖాతంలో వేసినట్లే...
### ఆడబిడ్డగా ఆదరిస్తే అభివృద్ధి చేస్తా
### మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడి

**రామాయంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగి పోటీ చేస్తున్న మైనంపల్లి రోహిత్‌రావుకు ఓటు వేస్తే అది బంగాళాఖాతంలో వేసినట్లే అవుతోందని, భవిష్యత్తులో అతను చిక్కడు దొరకడని, ఆడబిడ్డగా ఆదరించి నన్ను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రామాయంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్, కాట్రియాల, కాట్రియాల తండా, దంతేపల్లి , బాపనయ్య తాండ, తదితర గ్రామాల్లో సోమవారం నాడు ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బోనాలు, డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో పద్మాదేవేందర్‌రెడ్డి పాదయాత్ర చేస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తనకు ఓటేసి మూడవసారి గెలిపించాలని కోరారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హ న్మంత రావు నియోజకవర్గ అభివృద్ధిని ఎంత మాత్రం పట్టించుకోలేకపోగా ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉన్నాడో ప్రజలు ఆలోచించాలని కోరారు. 13 ఏళ్లపాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకోకుండా పత్తాలే కుండా పోయిన మైనంపల్లి తన కొడుకును ఎమ్మెల్యేగా చేసేందుకు సంకలో పెట్టుకొని ఎత్తుకొని వచ్చాడని ఆమె ఎద్దేవా చేశారు. నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేని వారు ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజలు ఆలోచించి ఓటు వేస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని, 11 సార్లు అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. బీఆర్ఎసన 10 ఏళ్ల పాలనలో రాష్ట్రం అనినన రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు. 2001లో ఉమ్మడి రామాయంపేట మండలంలో జడ్పీటీసీ సభ్యురాలుగా తనకు రాజకీయ జీవితాన్ని అందించిందని, మీరు పెట్టిన మొక్కను అని గుర్తుంచుకొని తనకు ఓటు వేస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, పార్టీ ఇంచార్జి శ్రీహరియాదవ్, కాట్రియాల సర్పంచ్ మైలారం శ్యాములు, ఉప సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా, ఎంపిటీసీ బుజ్జి దేవేందర్, సర్పంచులు సుభాష్ రాథోడ్, సురేష్, దయలక్ష్మి స్వామి, పార్టీ నాయకులు మైసాగౌడ్, శ్యామ్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లక్ష్మాపూర్ లో జరిగిన ప్రచార సభలో మాట్లాడుతున్న మెదక్ ఎమ్మెల్యే,పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారులో గల ఇందూరు కళాశాలలోని సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూమ్‌లను, కౌంటింగ్ కేంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. కేంద్ర బాలగాల గార్డుతో మాట్లాడారు. డ్యూటి సమయ వేలలు అడిగి తెలుసుకున్నారు. గార్డ్స్ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఒక్క నిమిషం కూడ విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలు ఇక్కడే ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట సిద్దిపేట ఏసీపీ సురేందర్‌రెడ్డి, తహశీల్దార్ దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

**ఎస్ఎస్‌టి శిబిరం పరిశీలన**

ఎన్నికల వ్యయ పరిశీలకులు వెంకటేష్‌బాబు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ రాజీవ్ రహదారిపై పొన్నాల శివారులో గల ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి శిబిరాన్ని పరిశీలించారు. ప్రత్యేక ఆఫీసర్ సీతారామరాజు, త్రీ టౌన్ సీఐ భానుప్రసాద్‌తో మాట్లాడారు. రోజు వారి వాహన తనిఖీల సంబంధించిన రికార్డులను పరిశీలించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల వాహనాలను క్షుణంగా పరిశీలించారు. డబ్బులు, మీనీ, లిక్కర్ అక్రమంగా రవాణా జరగకుండా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా కలెక్టరేట్ కార్యాలయంలో నుంచి ఎస్ఎస్‌టి పనితీరును ఎల్లప్పుడు మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు.

## వచ్చిపోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి
### అడిషనల్ డీసీపీ ఎల్అండ్ఓ మల్లారెడ్డి

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 6, ప్రభాతవార్త :** జిల్లాలో సీపీ శ్వేత అదేశాల మేరకు శాసన సభ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల నియమావళి ప్రకారం 10 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు అడిషనల్ డీసీపీ ఎల్అండ్ఓ ఎస్. మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారు రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టును అయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడూత అక్రమంగా ఎవరైనా ఎలాంటి అధారాలు లేని నగదు కానీ మద్యం తీసుకెళ్లే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వస్తువులను, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లన సీపీ అధ్వర్యంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటలు విధులు నిర్వహించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలన్నారు. వచ్చే పోయే వాహనాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయాలన్నారు. అయన వెంట రూరల్ సీఐ చేరాలు, రూరల్ ఎస్ఐ కిరణ్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు

## రోడ్లు మరమ్మతులు చేయలేని దుస్థితిలో బిఆర్ఎస్
### మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నాయకులు బాబూమోహన్

**జోగిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:** తన హయాంలో వేసిన రోడ్లకు కనీసం మరమ్మత్తులూ కూడా చేయించలేని దౌర్భాగ్యపు పాలన నేడు అందోలు నియోజకర్గంలో ఉండటం చాల శోచనీయమని మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నాయకులు పి.బాబూమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బిజెపి అభ్యర్థిగా మొదటి సెట్టు నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన సందర్భంగా జోగిపేటలోని పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటా తాను ఉప ఎన్నికల సమయంలో అందోలు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో రోడ్లు లేని నియోజకవర్గంగా ఉండేదని, అలాంటిది రోడ్డేలేని గ్రామంలేని నియోజకవర్గంగా తాను తీర్చిదిద్దానని, అయితే ఆ రోడ్ల పరిస్థితి ప్రస్తుతం అద్వాన్నంగా తయారైందన్నారు. కనీసం అప్పట్లో వేసిన రోడ్లకు మరమ్మతులూ కూడా చేయించలేని పరిస్థితుల్లో ఇప్పుడున్న ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. నేను ఎవరివద్దా ఎలాంటి కమీషన్లు తీసుకోలేదని, ఎవరి భూముల కబ్జా చేయలేదని, నిరంతరం ప్రజలకోసం పాటుపడ్డానని అన్నారు. పనులు చేయటంలో అందెవేసిన చెయ్యి తనదని నియోజకవర్గ ప్రజలు అంటుండటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, అందుకే ఇక్కడి ప్రజల ఆశీస్సులు నాకు మెండుగా ఉన్నాయనే ఉద్దేశంతోనే అందోలులో బిజెపి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, కోకన్వీనర్ మహేష్కర్ సుమన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నాయకులు జగన్నాథం, నాయకులు అర్జున్, శివశంకర్, అశోక్‌కుమార్, రాజు, శివచందర్, యాదయ్య పాల్గొన్నారు.



జోగిపేటలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న బాబూమోహన్

**బిజెపి తరపున నామినేషన్ వేసిన బాబూమోహన్**

అందోలు అసెంబ్లీ స్థానానికి బిజెపి అభ్యర్థిగా పి.బాబూమోహన్ ఒక సెట్టు నామినేషన్‌ను సోమవారంనాడు దాఖలు చేశారు. బాబూమోహన్ తరపున బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, కోకన్వీనర సుమన్‌లు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి పాండుకు అందచేశారు. ఈ నామినేషన్‌తో ఇప్పటివరకు మొత్తం నాలుగు నామినేషన్లు వేసారు.

## కేంద్రం నిధులు చెల్లింపులా...మళ్లింపులా?

**పాపన్నపేట, నవంబరు 6, ప్రభాతవార్త:** దేవుడు కరుణించినా పూజారి కరుణించని చందంగా మారింది పంచాయితీల సర్పంచ్‌ల పరిస్థితి, గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు కేటాయిస్తున్న నిధులను కరెంటు బిల్లులు, వాహనాల కిస్తీల చెల్లింపులకు మళ్లింపులు చేయాలని జిల్లా పంచాయితీ అధికారి ఎంపిడిఓలకు ఆదేశించడంతో సర్పంచులు పరేషాన్ అవుతున్నారు. ప్రతి ఏట కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ నిధులను ఆయా పంచాయితీలకు కేటాయిస్తుంది. ఇటీవల 15వ వార్షిక నిధులను పంచాఇయతీల ఖాతాల్లో జమచేసింది. కేంద్రం విడుదల చేసిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం కన్నేయడంతో పాత బకాయిల చెల్లింపులకు డైవర్ట్ చేయాల్సిందిగా ఆదేశించి నట్లు ఆశ్వసీనీయ సమాచారం. పంచాఇయతీ పనులు చేసి పుట్టెడు అప్పుల్లో ఉన్న ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ పాటికే సంబంధిత అధికారులు ప్రభుత్వ సూచన మేరకు ఆ నిధులను పాత బకాయిల వసూళ్లకు చేయడానికి సన్నదం అవ్వడమే కాకుండా నిధులు ఉపయోగించుకునేందుకు అవకాశం లేకుండా చేసింది. ఎట్టి పరిస్థితిలోనే సర్పంచులు చెల్లింపులు కోసం వెచ్చించే చెక్కులను నిపులుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో 15వ వార్షిక నిధులపై ఎన్నో ఆశలు పెట్టుకున్న సర్పంచుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆపడం ఏమిటని సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిధులు దేనికి వాడాలి**

కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు విడుదల చేసిన నిధులను గ్రామాల అభివృద్ధితో పాటు సపాయి కార్మికులకు, బోరు బావుల మైటార్ల మరమ్మత్తులు, మురుగు కాల్వల నిర్మాణం, త్రాగు నీటి ఎద్దడిని తీర్చడంతో పాటు గ్రామాభివృద్ధికి నిధులను వాడుకుని గ్రామాలను అభివృద్ధి బాటలో నడుపుకోవాల్సి ఉంటుంది. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను చేపట్టిన అభివృద్ధి పనులకు గాను వినియోగించుకోవాలన్న తలంపులో ఉన్న సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం బ్రేక్ వేయడంతో సర్పంచ్‌ల నుంచి విమర్శలు మొదలయ్యాయి.





కొత్తపల్లిలో పంచాయితీ భవనం దృశ్యం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ గన్నేవనిత, పాల్గొన్న కౌన్సిలర్లు

## దుబ్బాక అభివృద్ధి ప్రధాత మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి
### మున్సిపల్ చైర్ పర్సన్ గన్నేవనిత

**దబ్బాక, నవంబరు 6, ప్రభాతవార్త:** దుబ్బాక మున్సిపాలిటీలో మహిళా కౌన్సిలర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు తగదని, దుబ్బాక అభివృద్ధి ప్రధాత మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాత్రమేనని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నేవనిత అన్నారు. సోమవారం దుబ్బాకలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఆమె పలువురు కౌన్సిలర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లచ్చపేటలో ఆదివారం నిర్వహించిన బిజెపి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు మున్సిపాలిటీలో కౌన్సిలర్లు గుండా రాజ్యం చేస్తున్నారంటూ చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఒక్క రూపాయి నిధులు మంజూరు చేయించని వ్యక్తి రఘునందన్‌రావు మాత్రమే అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో మున్సిపాలిటీలో రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత కొత్త ప్రభాకర్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సిసి మురుగు కాలువలు సిసి రహదారులు బిటీ రహదారుల నిర్మాణం చేపట్టామని, అవి కూడా తానే చేశానని ఎమ్మెల్యే చెప్పుకోవడంసిగ్గుచేటు అన్నారు. లచ్చపేటవార్డులో 1.25కోట్లతో నిర్మించిన చిన్నపాటి కల్వర్టు ఘనత ప్రభాకర్‌రెడ్డిదేనని దానిని కూడా తన కృషితోనే పూర్తి చేయించామని ఎమ్మెల్యే చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. దుబ్బాకలో శిథిలావస్థకు చేరిన బస్టాండ్ స్థానంలో నూతన బస్టాండ్ నిర్మాణం, 900 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వాటి పంపిణీ వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. మహిళా కౌన్సిలర్లపై అనుచి వ్యాఖ్యలు చేసిన రఘునందన్‌రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో పట్టణంలోఆయనను తిరగనియ్యమని హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయని దుబ్బాకలో ఇసారి కచ్చితంగా గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, ఆశయాదగిరి, ఆశ సులోచన, లొంక లచ్చవ్వ, పులిగారి కల్పన, బిఆర్ఎస్ మహిళా నాయకులు కొట్టే ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## చిత్తాపూర్ మోతెలో టిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం దృశ్యం

**దబ్బాక, నవంబరు 6, ప్రభాతవార్త:** అక్బర్పేట్ భూంపల్లి మండల పరిధిలోని చిత్తాపూర్ మోతె గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండపాటి అధ్యక్షుడు జీడిపల్లి రవి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి కిషన్, జిడిపల్లి సురేష్, మహంకాళి, బాలు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, భీమ్రావు, జీడిపల్లి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, మంతురి సందీప్, దేవరాజు, ప్రశాంత్‌గౌడ్, ఎన్‌వై యాదవ్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మాధవ్నేని కమలాకర్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎంపీ పార్టీ నుంచి ప్రకాష్‌రాథోడ్ నామినేషన్ దాఖలు

**నారాయణఖేడ్, నవంబర్ 6 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాష్ రాథోడ్ బహుజన ముక్తి పార్టీ నుంచి ఒక సెట్ నామినేషన్ వేసినట్లు నారాయణఖేడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎన్.వెంకటేశ్ తెలిపారు. సోమవారం ఆయన నామినేషన్ వేసిన సందర్భంగా నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాష్‌రాథోడ్ మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఒక సారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఖేడ్‌లో విద్య, వైద్యం ఖేడ్ దశ దిశ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రకాష్‌రాథోడ్ కంగ్టి మండలంలోని ముకుందనాయక్ తండాకు చెందిన వారు. నామినేషన్ వేసేందుకు భజా భజాంత్రీలతో ఊరేగింపుగా నారాయణఖేడ్‌కు వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. నేను ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే ఆశతోనే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఈ నెల30 జరిగే అసెంబ్లీ ఎన్నిల్లో రాష్ట్ర వ్యాప్తంగా త౯మ బహుజన విముక్తి పార్టీ నుంచి 60 స్థానాలకు తమ పార్టీ ఎమ్మెల్యే స్థానాలకు పోటీ చేస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో తనకు గెలిపిస్తే నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పా టు చేయిస్తానని అన్నారు. బహుజన విముక్తి పార్టీ ఉపాధ్య క్షులు దాసురాంనాయక్, సురేష్‌నాయక్ పాల్గొన్నారు.





నామినేషన్ సమర్పిస్తున్న ప్రకాష్‌రాథోడ్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ

### ఎమ్మెల్యే జిఎంఆర్‌కు మద్దతుగా నందారం కుటుంబ సభ్యుల ప్రచారం

**అమీన్‌పూర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా వివిధ కాలనీల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, అమీన్‌పూర్ వైస్‌చైర్మన్ నందారం నరసింహగౌడ్ సతీమణి ఉమారాణి, పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని అమీన్‌పూర్ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ సహకారం అందించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందారం లలిత, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం భరత్‌గౌడ్, సందీప్‌గౌడ్, బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, ఎన్ఎస్‌జీ టీమ్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంపూర్ గ్రామ సర్పంచ్ రాంరెడ్డి



సర్పంచి రాంరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హనుమంతరావు

**కొల్చారం, నవంబర్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సర్పంచి పట్లూరి రాంరెడ్డి ఆదివారం సాయంత్రం మాల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అనుచరుడైన రాంపూర్ గ్రామ సర్పంచి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డిని ప్రకటించడంతో వారిపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, నవంబర్ 6ప్రభాతవార్త:** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, జిల్లా నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కొల్చారం మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తూర్పు సిద్దాగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజి రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, సర్పంచి పట్లూరి రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముత్యం గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, కొల్చారం మాజీ సర్పంచి, కొల్చారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం ముదిరాజ్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్కంగారి రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపికి నందు జనార్దన్‌రెడ్డి రాజీనామా



మాట్లాడుతున్న నందు జనార్ధన్‌రెడ్డి

**మెదక్ అర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త:** బీజేపీలో కష్టపడే వారికి భవిష్యత్తు లేదని తేటతెల్లమైందని, డబ్బు కట్టలకు, పైరవీదారులకు టికెట్ కేటాయించడాన్ని జీర్ణించుకోలేక తీవ్రమైన మనస్థాపంతో బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీని మంచి స్థాయిలోకి తీసుకెళ్దామని మూడు సంవత్సరాల క్రితం బీజేపీలో చేరానని, నాటి నుండి పార్టీ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేశానన్నారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని మండల కేంద్రాల్లో స్వంత డబ్బులతో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి పార్టీ కొరకు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోకుండా బీఆర్ఎస్‌లో నుండి బీజేపీలో చేరి 3 నెలలు కాకుండానే వారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని, తమను జిల్లా నాయకులుగా గానీ, రాష్ట్ర స్థాయి నాయకులుగా గానీ పలకరించకుండా అవమానించారన్నారు. మెదక్ టికెట్ విషయంలో అధిష్టాన పెద్దలు తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. మెదక్ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యునికి, బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇంతకాలం తనకు అనుకూలంగా పార్టీలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

### కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**పెద్దశంకరంపేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఇస్తున్న అమలు కాని హామీలను ప్రజలు నమ్మి మోసపో వద్దని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట మండలం కొప్పోల్ ఉమాసంగమేశ్వర్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాలతో పాటు పట్టణంలో పలు కుల సంఘాలతో నిర్వహించిన సమా వేశంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతూ ప్రచా రం చేపట్టారు. ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి, నాయకులు వవిగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్, సుభాష్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మైనంపల్లి

**చిన్నశంకరంపేట, నవంబర్ 6,ప్రభాతవార్త:** నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు అన్నారు. సోమవారం మండల పరిధి రుద్రారం, మిర్జాపల్లి తండా, చందంపేట గ్రామాల లో తనయుడు మైనంపల్లి రోహిత్‌రావుకు మద్దతు గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు పోవా లంటే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేయాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్‌నుండి ప్రభుత్వ ఆఫీసులు సిద్ది పేటకు తరలుతుంటే ఎమ్మెల్యే చేష్టలుడిగి చూస్తు న్నారన్నారు. పేరుకే ఎమ్మెల్యే అయినా పెత్తనం మొత్తం మంత్రి హరీష్‌రావుదే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500లకే వంటగ్యాస్, ఇంటికి రెండు ఫించన్‌లు,ఆడపిల్లలకు చేయూత, నిరుద్యోగ భృతి అందిస్తుందన్నారు. మహిళలు రాష్ట్రం లో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా తిరగొచ్చన్నారు. పేదవారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,



మాట్లాడుతున్న మైనంపల్లి హనుమంతరావు

పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఎకరానికి 15 వేల చేయూతను అందిస్తుందన్నారు. అధికారం లోకి రాగానే రైతులకు రూ. 2 లక్షల వరకు రుణ మాఫీని అమలుచేస్తామన్నారు.ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు సురేందర్, మాజీ జడ్పీటీసీ సభ్యు రాలు స్వరూప, కొర్విపల్లి సర్పంచి పద్మ, నాయకులు మల్లేష్‌లు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

# 8న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తా

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్**

**నర్సాపూర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గా నామినేషన్ వేస్తానని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షు డు గాలి అనిల్‌కుమార్ తెలిపారు. సోమవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి నలుగురం దర ఖాస్తు చేసుకున్నామని తెలిపారు. అధిష్టానం నర్సా పూర్ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను సంప్ర దించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ఆవుల రాజిరెడ్డికి ఎమ్మెల్యే టికెట్టు కేటాయించిందన్నారు. టికెట్టు వచ్చిన తరువాత కూడా రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులను కలవకుండానే ఒక్కడే ప్రచారం చేసు కుంటూ పార్టీని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తు న్నారని అన్నారు. అంతేగాక రాజిరెడ్డి సునీతారెడ్డి కోవర్టుగా పనిచేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అంతమైపోతుందని పేర్కొన్నారు. ఈ మేరకు కాం



మాట్లాడుతున్న గాలి అనిల్‌కుమార్

గ్రెస్ పార్టీని బతికించడం కోసం కార్యకర్తల, నాయ కుల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున నర్సా పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పునరాలోచించి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే నాయకునికి భిఫామ్ ఇవ్వాలని ఆయన కోరారు. లేనట్లయితే ఎన్నికల బరిలో తప్పకుండా ఉంటానని గాలి అనిల్‌కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అశోక్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్,సంగసాని నర్సింగరావు, అశోక్, అజ్మత్, ఉదయక్‌కుమార్, సురేశ్‌నాయక్, లింగం కార్య కర్తలు తదితరుల పాల్గొన్నారు.



మాట్లాడుతునన ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్‌కుమార్

### నామినేషన్ అభ్యర్థుల ఖర్చులను లెక్కలోకి తీసుకోవాలి

**ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్**

**నర్సాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటినుండి లెక్కలోకి తీసుకోవాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్‌కుమార్ తెలిపారు. సోమ వారం నర్సాపూర్‌పట్టంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి కొత్తగా బ్యాంక్ అకౌంట్ తెరవాలని సూచించారు. అక్రమనగదు, మద్యం పంపిణీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల తనిఖీలో బాగంగా నగదు జప్తి చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశిం చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు.10 లక్షల కంటే ఎక్కువ నగదు జప్తి చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కిటకిటలాడిన తునికి నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరొందిన తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండె మండల పరి సర మండలాలతో పాటు మహానగరం నుండి భక్తులు అధిక సంఖ్యలో తునికి నల్లపోచమ్మ ఆలయానికి చేరుకున్నారు.తునికి నల్ల పోచమ్మ ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శివప్ప చేత అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించిన పిదప భక్తులకు దర్శనాల నిమిత్తం అనుమతించారు.కోరిన కోర్కెలను తీర్చికొంగుబంగారంగా వెలిసిన తునికి నల్లపోచమ్మ ఆలయంలో భక్తులు తమ మొక్కులను బోనాలు, జంతుబలి రూపంలో తీర్చుకున్నారు. భక్తులు అమ్మవా రికి శివసత్తుల పూనకాల నడమ బోనాలను ఆలయం చుట్టు ఊరేగించి అమ్మ వారి ఎదుట బోనాలు, నైవేద్యం సమర్పించారు.

అలాగే అమ్మవారికి జంతుబలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు.దీనిని అభివృద్ధి చెందుతున్న తునికి నల్ల పోచమ్మ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించె వపతి గదులకు, మరుగుదొడ్లకు స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి అనుకూలంగా నిర్మించే గదులకుగాను దాతల నుంచి విరాళాలు అందించాలని ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గోపాల్‌రెడ్డి లు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వీరితో పాటు ఆలయ దర్మాధాయ, దేవాలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు్ అధికారి శ్రీనివాసులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లిలో ప్రచారం చేస్తున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్

### నర్సాపూర్ బిజెపి అభ్యర్థి మురళీయాదవ్ ఇంటింటి ప్రచారం

**నర్సాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ సోమవారం నర్సాపూర్ మండలంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తుజాల్‌పూర్, తిర్మలాపూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, లింగా పూర్ అచ్చంపేట్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విదానలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు.ప్రసుత్త ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, గతంలో ఎమ్మెల్యే, మంత్రి గా ఉన్న సునీతారెడ్డి లు నర్సాపూర్ నియోజకవర్గానికి ఏమిచేశారని ఆయన ప్రశ్నించారు.నియోజకవర్గానికి వారు చేసిందేమి లేదని మండిపడ్డారు.ప్రసుత్తం ఇద్దరు కలిసి నర్సాపూర్ నియో జకవర్గాన్ని నాశనం చేస్తున్నారని ప్రజలకు సూచించారు. నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నైన తనకు కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మురళీయాదవ్ కోరారు. గ్రామాల్లో బిజెపి అభ్యర్థి మురళీయాదవ్‌కు డప్పు చప్పుళ్ళతో డోలు వాయిద్యాలతో మహిళలు మంగళహరతులతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దరమేశ్‌గౌడ్, రమేశ్‌యాదవ్, గోద రాజెందర్, సంగసాని సురేశ్,నాగేశ్,గుండం శంకర్, బాల్‌రాజు, దేవేందర్‌యాదవ్, ఎరుకలి యాదగిరి, మహేశ్‌యాదవ్, అశోక్‌యాదవ్ బిజెపి నాయకుల, కార్యకర్తలు తదితరుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దశంకరంపేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవ సాయ శాఖ అధికారి రాజేష్ కుమార్ అన్నారు. సోమవారం ప్రాథమిక సహ కార సంఘం ఆధ్వర్యంలో పెద్దశంకరంపేట, రామోజిపల్లి, వీరోజిపల్లి తది తర గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలి పారు. రైతులు దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయిం చాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో రవీందర్, ఏఈవో మమత, సిబ్బంది సాయిరెడ్డి, మోహన్ తదితరులు ఉన్నారు.



వీరోజిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# కుల వృత్తిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీఠ

**నర్సాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త:** కురుమ కులస్తులు ఆర్థికంగా ఎదగడానికి సిఎం కెసిఆర్ కృషి ఎంతో ఉందని సంఘం రాష్ట్ర అధ్య క్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం పేర్కొన్నారు. సోమ వారం చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నర్సా పూర్ నియోజకవర్గ కురుమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి రాష్ట్ర లేబర్ వేల్పేర్ బోర్డు చైర్మన్ దేవేం దర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్‌తో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భం గా ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభు త్వం వచ్చినప్పటి నుండి కురుమల అభివృద్ధికి ఎంతో పాటు పడిందన్నారు. కురుమలకు గొర్రె పిల్లల పంపిణీ చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసింద న్నారు. అంతేగాక సంఘం భవన నిర్మాణానికి హైదరాబాద్‌లో 5 ఎకరాల భూమిని కేటాయించి రెండు కోట్లతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుంచి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని కురుమ కులస్తులు ఓటు వేసి

**కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం**



మాట్లాడుతున్న కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం కురుమ

అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త, పుష్ప నాగేశ్‌కురుమ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేషం కురుమ, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీశైలం కురుమ, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, కుమ్మరి నాగేశ్, పంబళ్ల బిక్షపతి, కృపాచారి, రాజేశ్, శశిధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తో పాటు ఆయా మండలాల సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్

**కొల్చారం, నవంబర్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామా ల్లో సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ యాదవ్ గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగోడ్, జలాల్‌పూర్, అంసానిపల్లి, పోతంశెట్టిపల్లి, రాంపూర్, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని, బీజేపీ బీసీలకు పెద్దపీట వేస్తుందన్నారు. బీసీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని, తనను గెలిపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు మద్దతుగా మున్సిపల్ చైర్మన్ ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి లోని పదవ వార్డులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా సాయి కాలనీలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, చైర్మన్ సతీమణి సునీత, స్థానిక కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్‌లు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా గడపగడపకు ప్రచారంలో పాల్గొని అమీన్‌పూర్ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను వివరించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదించాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**టేక్మాల్, నవంబరు 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో చేరారు. చేరిన వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ నీటి సంఘం చైర్మెన్ నాయికోటి నారాయణ, బిఆర్ఎస్ నాయకులు బక్క శివనారి, వెంకట్, టేక్మాల్ కిషన్,పండరి, బిజెపి,సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్‌లు పార్టీలో చేరారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మన్‌కిషన్, మండల కోఆప్షన్ సభ్యులు మజర్, మండల పర్టీ నాయకులు సుధాకర్, పాపయ్య, ప్రవీణ్‌కుమార్, లక్ష్మనారాయణలతో పాటు తదితరులున్నారు.

### గొల్లపల్లిలో శ్రీమల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, నవంబర్ 6.ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ దంపతులు పూజలు నిర్వహించారు. పూజారి హరిప్రసాద్ శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య మల్లికార్జునస్వామికి చందనఅభిషేకం, నమకం, చమకం, పత్రి పూజ, బిల్వార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి తీర్థం పుచ్చుకున్న ఎంపిటిసి మమతయాదగిరి

**కొల్చారం, నవంబర్ 6 ప్రభాతవార్త:** సోమవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నర్సాపూర్ బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైస్‌మిల్ ముందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మమత, మాజీ సర్పంచి యాదగిరి, ఉప సర్పంచి ప్రభాకర్‌తో పాటు సుమారు 100 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. మరళీ యాదవ్ సమక్షంలో బీజేపీ పార్టీలలో చేరారు. వీరికి మురళీయాదవ్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మమత యాదగిరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చకే పార్టీని వీడుతున్నట్లు స్పష్టం చేశారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అనంతరం మురళీయాదవ్ మాట్లాడుతూ బీసీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని, ఒకసారి అవకాశం ఇవ్వాలని, నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, యాదగిరి, శ్రీకాంత్, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మురళీ యాదవ్

### గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం

**శివ్వంపేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శివ్వంపేట శివారులోని భారత్ గ్యాస్ సమీపంలో సోమవారం తెల్లవారు జామున జరిగింది. ఎస్ఐ రవికాంత్‌రావు కథనం ప్రకారం... శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన పంపరి స్వామి(30) ఆదివారం శివ్వంపేటలోని బంధువుల ఇంటికి వచ్చాడు. తిరిగి సోమవారం ఉదయం తెల్లవారుజామున 4.30గంటల సమయంలో దొంతికి వెళ్తుండగా శివ్వంపేట శివారులోని భారత్ గ్యాస్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న శివ్వం పేట పోలీసులు వెంటనే గాయపడిన అతడిని నర్సాపూర్ ఆసుపత్రికి తరలిం చారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి పంపరి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికాంత్‌రావు మీడియాతో తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**చిన్నశంకరంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి శాలిపేట శివారు వద్ద సోమవారం సాయంత్రం జరిగింది. రామాయంపేట మండలం ఝాన్సి లింగాపూర్ గ్రామానికి చెందిన రాజు పని నిమిత్తం శాలిపేటకు ద్విచక్ర వాహ నంపై వెళ్తుండగా అదుపుతప్పి పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు.



యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## యాదవులు అభివృద్ధికి కృషి చేస్తా

### బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 6, ప్రభాతవార్త:** మినీ ఇండియాగా పేరొం దిన పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆయా రాష్ట్రాల, ప్రాంతాల నుంచి వలస వచ్చి స్థిరపడిన ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచే స్తున్నానని, శాసన సభ మెట్లు ఎక్కేలా మరో మారు ఆశీర్వదించాలని పటా న్‌చెరు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రాయలసీల, ఆంధ్ర యాదవుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే మహిపా ల్‌రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయకుమార్, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్పనగేష్, మా జీ ఎంపిపి యాదగిరి యాదవ్, మాజీ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సంఘం నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వెంకటాపూర్ కాంగ్రెస్ నాయకులు



చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వెంకటాపూర్ కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట, నవంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపూర్ మాజీ సర్పంచ్ మద్దికుంట శేఖర్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిలిగామ వార్డు సభ్యులు రమేష్‌ల ఆధ్వర్యంలో రెండు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు సోమవారం సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నేతలకు చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. బిఆర్ఎస్ మండల అధ్య క్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆరిఫోద్దిన్, ఎంపి టిసి సత్యనారాయణ, సంతోష్ గౌడ్, సర్పంచులు నల్లుల కుమార్, నరేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్‌లు సురేష్, శంకర్, గొర్రె కాపర్ల సంఘం మాజీ డైరెక్టర్ నగేష్, కురుమ గ్రామ శాఖ అధ్యక్షులు మసూద్ శ్రీశైలం, విద్యా కమిటి చైర్మన్ సాబీర్, నాగన్న, కిరణ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు



అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తున్న సిసియస్ పోలీసులు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 6, ప్రభాతవార్త:** అక్రమంగా నిర్వహిస్తున్న గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై సిసియస్ పోలీసులు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా సిసియస్ పోలీసులు మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందంగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా సోమవారం సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణా పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో కొట్టగడి అంబాదాస్, ప్లయర్ నవీన్‌కుమార్‌తో కలిసి గొల్లగూ డెంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమ గ్యాస్ ఫిలింగ్ చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో భారత్ గ్యాస్ కమర్షియల్ సిలెండర్‌లు ఖాళీవి (లారీ టిఎస్ 35 టిప 4477)లో 234, నింపినవి 101, డొమెస్టిక్ సిలెండర్‌లు ఖాళీవి (టాటా ట్రాలీ ఆటో టిఎస్ 15యుఈ 8324)లో 6, డొమెస్టిక్ సిలెండర్‌లు నిండినవి 10, చిన్న సిలెండర్‌లు ఖాళీవి 1, రీఫిల్లింగ్ పైప్స్‌లు 2, వేయింగ్ మిషన్‌లు 3, స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## అవకాశం ఇవ్వండి....అభివృద్ధి చేస్తా

### మెదక్ బిజెపి అభ్యర్థి పంజా విజయ్‌కుమార్



మాట్లాడుతున్న మెదక్ బిజెపి అభ్యర్థి పంజా విజయ్‌కుమార్

**నిజాంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త ః**

బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేస్తానని మెదక్ బిజెపి అభ్యర్థి పంజా విజయ్‌కుమార్ అన్నారు. ఈమేరకు నిజాంపేట మండల పరిధిలోని నియోజకవర్గానికి ఈశాన్య గ్రామమైన రాంపూర్ గ్రామంలో సోమవారం రోజున ఆయన సీతారాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాం పూర్, నస్కల్, నందగోకుల్, చల్మెడ గ్రామాలలో పర్యటించి మాట్లా డుతూ బహుజన బిడ్డగా తనను ఆదరించాలని, అందరి సహకారంతో బిజెపి పార్టీ నుండి బలపరిచినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం ఏర్పడి ఇన్ని సంవత్సరాలైనా మెదక్ జిల్లా అన్నిరంగాల్లో వెనుకబ డిందని మెదక్ జిల్లాకు వచ్చే ప్రతి ఒక్కటి కూడా సిద్దిపేటకు వెళ్లిందని ఆయన దుయ్యబట్టారు. అనంతరం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఎంఎం టీసీ రాజిరెడ్డి మరియు రజాక్‌పల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ధర్మ నాగరాజు బిజెపి కండువా కప్పుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీని వాస్, నందు జనార్ధన్‌రెడ్డి, నందారెడ్డి, తలపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నవాత్‌రాజు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### థ్రిల్లింగ్ అనుభవాలను అందిస్తున్న జంపిన్ హైట్స్

దేశంలోని అగ్రశ్రేణి ఎక్స్‌ట్రీమ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ కంపెనీ జంపిన్ హైట్స్ ఉద్వేగభరిత అనుభవాల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. మాజీ కెప్టెన్ రాహుల్ నిగమ్ స్థాపించిన జంపిన్ హైట్స్ భద్రతకు ప్రాధాన్య మి వ్వడం మచ్చలేని నాణ్య తను అందించడం ద్వారా భారత్‌లో సాహస క్రీడ లను పునర్ని ర్వహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### బిబిజి శాటిలైట్ సెంటర్ ప్రారంభం

మహబూబ్‌నగర్‌లో ఇటీవలబిల్డింగ్‌బ్లాక్స్ గ్రూప్‌శాటిలైట్ సెంటర్‌ను ప్రా రంభించింది. ఈ కార్యక్రమానికి బిబిజి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సెంటర్ ద్వారా సంభావ్య రియల్‌ఎస్టే ట్ క్లయింట్‌లతో నిమగ్నం కావడం విచారణలను పరిష్కరించడం విలు వైన కనెక్షన్‌లను పెంపొందించడం కోసం ఒక కీలకమైన హబ్‌ను సృష్టిం చడం ఈ కేంద్రం యొక్క లక్ష్యం.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### బిఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 6, ప్రభాతవార్త:** దశాబ్ది కాలంలో కొనసాగిన అభివృద్దిని చూసి రానున్న శాసన సభ ఎన్నికల్లో అభ్యర్థులను ఆశీర్వదించాలని పటాన్ చెరు బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపా ల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి తెల్లాపూర్ మున్సి పల్ పరిధిలోని కొల్లూర్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెల్లా పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నవారి జైపాల్‌రెడ్డి, కొల్లూర్ గ్రామానికి చెందిన బోద సుధాకర్, రమేష్, రాములు, బిక్షపతి, లక్ష్మణ్. ముది రాజ్ సంఘం, అంబేద్కర్ యూత్, తండా వాసులు 500 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా భూపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. మున్సి పల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాబ్జి నాగరాజు, కొమ రయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీపాల్, జ్యోతి శ్రీకాం త్‌రెడ్డి, చిట్టి ఉమేష్, మాజీ ఎంపిటిసి నరసింహ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు చెన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



దామోదర్ రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**చౌటకూరు, 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో సోమవారం బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో మండల నాయకులు సుభాష్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది కాం గ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు దామోదర్ రాజనర్సింహా కాం గ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో నాయి బ్రాహ్మణ సంఘం, రజక సంఘం బాధ్యులు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పార్క ల రామ్‌రెడ్డి, సార గోవర్ధన్, ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, కొల్కూరి కిషన్, మన్నె లింగయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గారెల నరసింహులు, నతి కిష్టయ్య, పుట్టి పోచయ్య, నాగరాజు, దూగ లింగమయ్య, నారాయణ గౌడ్, గురు వులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు న్తి దశరథ్, ఉపాధ్యక్షులు రామాగౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కైసర్, గ్రామ అధ్య క్షులు వరకల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆమయ్య, ఉపాధ్యక్షులు ఆబేద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తార్దన్ పల్లి రవీందర్, మండల నాయకులు జైపాల్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు కృష్ణ, మైనారిటీ సెల్ అధ్యఓలు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహకు పాస్టర్ల మద్దతు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహా

**అల్లాదుర్గం, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాస్టర్ల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మాజీ డిప్యూటీ సిఎం, కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజన ర్సింహా అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో అందో ల్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్రైస్తవులకు ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. దారులు వేరైనా గమ్యం ఒకటే ఉండాలన్నారు. పాస్టర్లు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దామోదర్ రాజనర్సింహాకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు కిషన్, రేగోడు జడ్పీటిసి యాదగిరి, అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సభాష్‌రావు దేశ్‌పాండే, అంజాగౌడ్, రాజాగౌడ్, కిరణ్‌కుమార్, బాలకిషన్, కొంత శ్రీశైలం, రాజేందర్‌పాటిల్, దిగంబరా వు, ఉరుమ మహేష్, పాస్టర్లు డేవిడ్, సమర్పి, నియోజకవర్గంలోని ఆయా మండ లాల పాస్టర్లు, రేగోడ్ పాల్గొన్నారు.

## డాకూరు, కోడెకల్‌లలో ఎమ్మెల్యే క్రాంతికిరన్ ఇంటింటి ప్రచారం



కోడెకల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

**జోగిపేట, నవంబర్ 06, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డాకూరు, కోడెకల్ గ్రామాల్లో అందోలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో ఆయన పర్యటించి వాడవాడలా, ఇంటిం టికి తిరిగి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వేడుకొన్నారు. గతంలో పాలకులు ఇక్కడివారిని గుర్తించలేదని, ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నా రు. ముఖ్యమంత్రి కేసిఆర్ హయాంలో రాష్ట్రంలో ఎన్నో బృహత్తర పథకాలు అమ లౌతున్నాయని, మరి మున్ముందు మరిన్ని పథకాలు అమలు చేయనున్నారని అన్నారు. వారివెంబడి డిసిసిబి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, రేణుకా ఎల్ల మ్మ ఎత్తిపోతల పథకం ఛైర్మెన్ లింగాగౌడ్, మాజీ సర్పంచు ఎ.శంకరయ్య తదిత రులు పాలల్గొన్నారు. కాగా జోగిపేటలోని రెండు, మూడో వార్డులో డిక్కీ ఉపాధ్య క్షులు రాహుల్‌కిరన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.

## శివాలయంలో బిజెపి ప్రత్యేక పూజలు

### బిజెపిలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు

### కండువాలు కప్పిన అభ్యర్థి సంగప్ప

**కంగ్టి, నవంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలోని శివాలయంలో భారతీయ జనతా పార్టీ నారాయణఖేడ్ శాసన సభ అభ్యర్థి జనవాడే సంగప్ప ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో శివుడికి వేద బ్రాహ్మ ణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు బిజెపిలో చేరగా సంగప్ప పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఆలయం నుంచి ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. మండలంలోని దెగుల్‌వాడి గ్రామా నికి చేరుకుని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగప్ప మాట్లా డుతూ నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఇంత వరకు కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ లు పాలించాయని, ఓ మారు భారతీయజనతా పార్టీకి అవకాశం ఇవ్వాల్సిన అవస రం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 5 కిలోల బియ్యం అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఆయూష్మాన్ భారత్, పీఎం కిసాన్, ఉజ్వల లాంటి పథకాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. కార్యక్రమంలో కంగ్టి, రామ్‌రాజ్ తండా, గాజుల్‌పాడ్, రాంతీర్థ్, దిగెలాడి గ్రామాల యువకులు బిజెపిలో చేరారు.



బిజెపి అభ్యర్థి జనవాడే సంగప్ప సమక్షంలో బిజెపి చేరుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాబుమోహన్

## అబద్దాల ముఖ్యమంత్రిని గద్దెదించాలి

### భూ కబ్జాలు, కాంట్రాక్టులు నాకు రావు

### మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్

**టేక్మాల్, నవంబరు 6, ప్రభాతవార్త:** అబద్దాల ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దెదించా లని అందోల్ మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ అన్నారు. సోమవారం టేక్మాల్ మం డల పరిధిలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడు తూ కల్లబొల్లి మాటలతో అబద్దాలు చెపుతూ గద్దెనిక్కిన ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దెదిం చాలని ప్రస్తుత ఎమ్మెల్యేలు చేస్తున్నట్లు భూ కబ్జాలు, కాంట్రాక్టులు పనులు నాకు రావని అన్నారు. చేసిన తప్పు చెప్పకుండాలనే తనకు ఎమ్మెల్యే టికేట్టు ఇవ్వక పోవ డం ఎంటో తనకు అర్ధం కాలేదన్నారు. అబద్దాలు చెప్పటం తనకు రావన్నారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడడం తనకు తెలుసన్నారు. ఇకనైనా ఓటర్లు అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు తాను బిజెపి అభ్యర్థిగా భరిలో ఉంటు న్నారు. అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవ చేస్తానన్నారు. స్వార్ధ రాజకీయాలు నాకు రావన్నారు. మారు మూల ప్రాంతాల్లోన ఉన్న గిరిజన తండాలకు ప్రతి తండాలకు రోడ్డు సౌకర్యం వచ్చేలా చూస్తామన్నారు. రోడ్ల నిధులన్ని కేంద్రనివేనన్నారు. బాబు మోహన్ సమక్షంలో ఎక్లాస్‌పూర్ గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సుమారు 15 మంది బిజెపి పార్టీలో చేరారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు ఎల్లుపేట రాజు, గిరిజన సంఘ నాయకులు రెడ్యానాయక్, సీనియర్ నాయకులు సిద్దులతో పాటు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పాలనతోనే ప్రజా సంక్షేమం

### -బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్



అనంత సాగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చింత ప్రభాకర్

**కొండాపూర్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఢిల్లీ గులాంకు సలాం కొట్టే సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరని, జగ్గారెడ్డిని పొలిమేరలోకి కూడా రానీయవద్దని ఓట్లతో తగు గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ సంగారెడ్డి అభ్యర్థి చింత ప్రభాకర్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని అనంతసాగర్, సైదాపూర్, మాచెపల్లి, గోటిలగుట్ట తండాలలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభా కర్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యంలు మాట్లాడుతూ జగ్గారెడ్డి వద్ద 14 సెల్ ఫోన్ నెంబర్లు ఉన్నాయని, అయితే ఏ ఒక్క నంబరు సైతం (జగ్గారెడ్డి ప్రధాన అనుచరులకు) కలవదని విచారం వ్యక్తం చేశారు. ప్రజలకు కలువడు, అనుచరులకు దొరకని జగ్గారెడ్డికి నియోజకవర్గ ప్రజలు ఓట్లతో గుణపాఠం చెప్పాలన్నారు. అం దరికి అందుబాటులో ఉండే చింత ప్రభాకర్‌ను ఆశీర్వదించి శాసన సభ తెలువులు తట్టేలా చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో టిఎస్ ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, జడ్పీటిసి పద్మావతి పాండురంగం, రైతు బంధు మండల అధ్యక్షులు మల్లేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రాధాబాయి మల్లాగౌడ్, అనంతసాగర్ సర్పంచ్ ఇంద్రరెడ్డి, నాయకులు డాక్టర్ శ్రీహరి, పాండురంగం, గోవర్ధన్‌రెడ్డి, అమీనోద్దీన్, రుక్మోద్దీన్, ఫహీం, షఫి, ప్రేమానందం, జగదీశ్వర్, సంతోష్‌రెడ్డి, రాములు నాయక్, నగేష్ ముదిరాజ్, ప్రకాశం తదితరులు ఉన్నారు.

## సపనాదేవ్ చేరికతో బిఆర్ఎస్‌కు మరింత బలం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



గూడెం మైపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, నవంబర్ 6, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మాజీ ఎంపీపీ సీనియర్ నాయ కులు సపనాదేవ్ చేరికతో బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని శాసనస భ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరిన సపనాదేవ్ నివాసానికి మంగళవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో టీ టీడిపి మాజీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర నాయకులు సపనాదేవ్‌లు బిఆర్ఎస్‌లో చేరడం ఎంతో సంతోషకరమన్నారు. మాజీ ఎంపీపీ సపనాదేవ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గాన్ని దశాబ్ద కాలంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మె ల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హ్యాట్రిక్ విజయానికి తన వంతుగా కృషి చేస్తానని తెలి పారు. ఈ సమావేశంలో అమీన్‌పూర్ జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, నర్రా బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు అండగా ఉందాం.. అభివృద్ధి సాధించుకుందాం

### డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

**కొండపాక, నవంబర్ 6, ప్రభాతవార్త** కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని ఉమ్మడి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రవీంద్రనగర్, విశ్వానాథ్‌పల్లి, వెలికట్ట, అరెపల్లి గ్రామాల్లో ఇంటింటికి తరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ తాగు నీటి గొసా తీర్చి మహిళలకు ఎంతో మేలు చేసిన సీఎం కేసీఆ ర్‌కు అందరం అండగా ఉందామని కోరారు. కేసీఆర్ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని వివరించారు. మహిళలకు, రైతులకు ఎన్నో పథకాలను ప్రవే శపెట్టి అమలు చేయిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్‌బిఎస్ నాయకుడు ర్యా గల్ల దుర్గయ్య, సర్పంచులు చిట్టి మాధురి, అమ్ముల రమేష్, మల్లమారి రవీందర్, ఎంపిటిసిలు సాయిబాబా, గురజాడ బాలాజీ, పత్తి అంజనేయులు, ఖమ్మంపల్లి యాదగిరి, నాయకులు గొనె శ్రీనివాస్, నూనె కుమార్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

## కాంగ్రెస్‌తోనే జహీరాబాద్ అభివృద్ధి

### -కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాల్సిన అవ సరం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చంద్రశేఖర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బంగారు తునక లాంటి జహీరాబాద్‌ను సిఎం కేసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కల్వకుంట్ల తారక రామారావులు పంచుకొని ఇక్కడి నిధులను మళ్లించుకుని పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను పట్టించుకోకుండా పన్నుల రూపంలో వచ్చిన నిధులను హరీష్‌రావు సిద్దిపేటకు తరలించుకుపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వ ల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, వైస్ చైర్మన్ ఎండి ఖాజా పాల్గొన్నారు.

## మందకొడిగా సాగుతున్న నామినేషన్ల ఘట్టం

**జహీరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ నెల 30వ తారీఖున శాసన సభ ఎన్నికల కోసం ఈ నెల 3న ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీ చేసినా ఎమ్మె ల్యే అభ్యర్థుల నుంచి నామినేషన్లు ఉపందుకోవడం లేదు. నామి నేష న్‌ల పర్వం ప్రారంభం 4 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు (సోమ వారం వరకు) ఇద్దరు అభ్యర్థులు మాత్రమే ఎన్నికల రిటర్నింగ్ అధికా రి వెంకారెడ్డికి నామినేసన్లు అందశారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ మొదటి విడతగా ఒక సెట్ నామినేషన్ శనివారం దాఖలు చేయగా సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థి అలిగే ప్రవీన్ నామినేషన్ వేశారు. ప్రధాన పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపి, బిఎస్‌పి అభ్యర్థు లు ఇంత వరకు నామినేషన్లు వేయలేదు.మంచి రోజు కొరకు పార్టీలు ఎదురు చూస్తున్నాయన్న ప్రచారం సాగుతోంది. ఈ నెల 8 నుంచి 10వ తారీఖు వరకు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖాలు అయ్యే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నామినేషన్ల సందర్భంగా డిఎస్‌పి రాఘు ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు, ఎస్ఐలు తమ సిబ్బం దితో కలిసి బందోబస్తును నిర్వహించనున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వైఎస్ ఆర్టీపి నాయకులు



ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న వైఎస్‌ఆర్టీపి నాయకులు

**జహీరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జోనా నరేష్ సోమవారం తన అనుచరులు 100 మందితో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు సమక్షం లో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన జోనా నరేష్‌కు మాణిక్ రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులపై ఆయా పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నా రు. కార్యక్రమంలో టిఎస్ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నాయకులు ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుటుంబసభ్యుల ప్రచారం



ఎమ్మెల్యే తరపున ప్రచారం చేస్తున్న కుటుంబసభ్యులు

**పటాన్‌చెరు, నవంబర్ 6, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబసభ్యులు ప్రతి రోజు వివిధ గ్రామాలు, కాలనీలో ఇం టింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి, కూ తురు కోలాన్ రాజేశ్వరి చంద్రశేఖర్‌రెడ్డి, చిన్న కోడలు పల్లవి, విక్రమ్ రెడ్డి, తమ్ముడి కుమారులు గూడెం సంతోష్‌ఎడ్డి, గూడెం సందీ ప్‌రెడ్డిలు ప్రతి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

## జిల్లాలో 9 నామినేషన్ల దాఖలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నామినేషన్ల పర్వంలో భాగంగా సోమవారం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 9 నామినేషన్లు దాఖలయ్యాయి. సిద్దిపేట నుంచి వరుకోలు శ్రీనివాస్, ఎక్కలదేవి లింగంలు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. హు స్నాబాద్ నుంచి పచ్చిమట్ల రవీందర్, కాశవేణి సమ్మయ్యలు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయగా ధర్మసమాజ్ పార్టీ నుంచి బోహిని సదన్ మహారాజ్ నామినేషన్ దాఖలు చేశారు. దుబ్బాకలో గౌటి మల్లేశం రాష్ట్ర సమానయ ప్రజాపార్టీ, పెద్దలింగన్న గారి ప్రసాద్ స్వతంత్ర అభ్యర్థిగా, వేముల వెంకట ప్రసన్న ధర్మసమాజ్ పార్టీ నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. గజ్వేల్‌లో ఒక్కరు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## బిఆర్ఎస్‌కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

### ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రతాప్‌రెడ్డి

**కొండపాక, నవంబర్ 6, ప్రభాతవార్త** అస్లెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మారథం పడుతు ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వబోతున్నారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వం టేరు ప్రతాఫ్‌రెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల పరి ధిలోని రామచంద్రపూరం, కుకునూరుపల్లి, మాత్‌పల్లి, కోనాయిపల్లి గ్రామాల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించి కెసీఆర్‌కు ఓట్లు వేయాలని కోరారు. అంతకు ముందు లకుడారం మధిర కోలోనివంపు, కాకులగడ్డకు చెంది న పలువురు బిజెపి కార్యకర్తలు రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఈజిఎస్ సభ్యురాలు కొల సద్గుణ, ఆయా గ్రామాల సర్పంచులు కనకయ్య, పొల్కంపల్లి జయంతి, బచ్చ లి మహిపాల్, మిట్టపల్లి వసంత, ఎంపిటిసిలు భూములు గౌడ్, ప్యా క్స్ వైస్ చైర్మన్ అమర్, కనకయ్య, డాక్టర్ నర్సింలు, దేవి నర్సింలు, ఈగ స్వామి, కొంతం రాజు, ఐలయ్య, కాన్గుల కర్ణాకర్, శివ, రమే ష్‌రెడ్డి, యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, కాచం నవీన్, పొల్కంపల్లి నరేందర్, మిట్టపల్లి రుషి, అనందం, పిట్ల రాములు, శంకర్, పాల్గొన్నారు.